www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 11 జనవరి 2023
5
తిరుపతి

'శ్రీ చైతన్య పాఠశాల'లో ముందే వచ్చిన సంక్రాంతి

ప్రజాశక్తి -తిరుమల

శ్రీ చైతన్య ఎస్.ఎన్.పురం తిరుపతి బ్రాంచ్ లో సంక్రాంతి సంబరాలు మంగళవారం ఘనంగా జరిగాయి. అచ్చ తెలుగు వాతావరణాన్ని, పండుగ కాంతులను కళ్లకు కట్టినట్లు చూపించారు. పాఠశాల ఆవరణం మొత్తం పల్లె వాతావరణం ఉట్టిపడేలా అలంకరించారు. ఆవరణలో రంగవల్లులు గాలిపటాల పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. హరిదాసుల సంకీర్తనలతో, గంగిరెద్దుల ఆటగాళ్లతో చేతికి వచ్చిన ధాన్యం బస్తాలతో ఎడ్లు, కోడిపందాలతో కొత్త అల్లుళ్ళు మామ అల్లుళ్ళ సరదాలతో మన తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఈ పండుగ వాతావరణం ఉంటుందని విద్యార్థులకు అధ్యాపకులు వివరించారు. విద్యాసంస్థల ఏజీఎం సురేష్, ఆర్ ఐ మోహన్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ, ఫెసిలిటేటర్ సుధా నాయర్, డీన్ రాజశేఖర్ పాల్గొన్నారు.

ఉద్యోగులు బానిసలు కారు...

మారకుంటే మారుస్తారు..!

రౌండ్‌టేబుల్ సమావేశంలో ఉద్యోగసంఘాల హెచ్చరిక

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ఉద్యోగులు బానిసలు కారని, వారు ప్రభుత్వంలో భాగమేనని ప్రభుత్వం గుర్తించి తన వైఖరి మార్చుకోకుంటే గుణపాఠం తప్పదని ఉద్యోగ, కార్మిక సంఘాల నేతలు హెచ్చరించారు. ప్రభుత్వం మారకుంటే ప్రభుత్వాన్నే మారుస్తారన్నారు. ఉద్యోగ, కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ మంగళవారం ఉదయం సిఐటియు జిల్లా కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి అధ్యక్షత వహించారు. ఏపీ మున్సిపల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేవీల్ వర్మ, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, తిరుపతి బార్ కౌన్సిల్ అధ్యక్షులు దినకర్, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తికొండ మురళి, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబూరి సింధుజా, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు వి. నాగరాజు, ఐఎన్ టి యుసి జిల్లా అధ్యక్షులు లేబూరి రత్న కుమార్, టీటీడీ ఉద్యోగ సంఘాల నాయకులు జి. వెంకటేశం, ప్రసాదరావు, జె. భాస్కర్, వి. రామచంద్ర, నాగరత్నం, మధ్యతరగతి ఉద్యోగుల సమన్వయ కమిటీ కన్వీనర్ కెఎన్ ఎన్ ప్రసాదరావులు రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రసంగించారు.

ప్రభుత్వ ఉద్యోగులు లేకుండా ప్రభుత్వ పథకాలు అమలు అయ్యే ఛాన్స్ ఉందా? అని నేతలు ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఫింగర్ ప్రింట్, ఐరిష్ పేరుతో ఇబ్బందులు పెట్టడానికి ప్రయత్నిస్తే ఉద్యోగులు పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం పరిధులు దాటి వ్యవహరిస్తోందని, ఆఖరికి ఫ్లయింగ్ స్క్వాడ్ లు పేరుతో వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు.

చిత్తూరు జిల్లా కలెక్టర్ హరినారాయణ్ అత్యుత్సాహాన్ని ప్రదర్శించడాన్ని రౌండ్ టేబుల్ సమావేశం తప్పు పట్టింది. తక్షణం ఆదేశాలను ఉపసంహరించుకుని ఉద్యోగులకు కలెక్టర్ క్షమాపణలు చెప్పాలని రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. తెలంగాణ ఉద్యోగులకు, ఏపీ ఉద్యోగులకు మధ్య 13 వేల రూపాయల వేతనం తేడా ఉందని, ఈ మొత్తంతో సచివాలయ ఉద్యోగులను పోషించాలని ప్రభుత్వం భావించడం న్యాయమా? అని ఎన్జీవో నేతలు ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి వేతనాలు పెంచుతామని చెప్పి రివర్స్ పిఆర్సి అమలు చేశారని, అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని, హక్కుల గురించి మాట్లాడితే రోజుకో నూతన విధానాన్ని తెచ్చి వేధింపులకు పాల్పడుతున్నారని నేతలు గుర్తు చేశారు. ఉపాధ్యాయులు బోధన మాని యాప్ ల నిర్వహణలో మునిగితేలుతున్నారని గుర్తు చేశారు. జీవో నెంబర్ ఒకటి పేరుతో ర్యాలీలు సమావేశాలు నిర్వహించవద్దని తెచ్చిన జీవో అప్రజా స్వామికమని, రాజ్యాంగ వ్యతిరేక చర్యగా వారు అభివర్ణించారు. తక్షణం ఈ జీవోను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. 880 రోజులుగా పోరాడుతున్న అటవీ కార్మికులను టీటీడీ యాజమాన్యం పట్టించుకోకపోవడంపై సమావేశం నిరసించింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు టి. సుబ్రహ్మణ్యం, కే. వేణుగోపాల్ ఆర్. లక్ష్మి, మునిరాజ, రఘు, తంజావూరు మురళి, జయంతి (ఐద్వా), ఎన్ డి శ్రీనివాసులు, బుజ్జి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు ఫేస్‌యాప్ రద్దు చేయాలి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, యంత్రాంగం

అంగన్‌వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఫేస్‌యాప్ రద్దు చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చంద్రగిరి తహాశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వాణీశ్రీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ సెంటర్‌నందు పేద గర్భిణులు, బాలింతలు, పిల్లలు అనేక రకాల సేవలు పొందుతున్నారన్నారు. అంగన్‌వాడీల హాజరుకోసం ఫేస్‌యాప్‌ను తీసుకురావడం సరైంది కాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్లలో రాజకీయ జోక్యం ఆపాలన్నారు. కుప్పం ప్రాజెక్టులో అంగన్‌వాడీలను వేధిస్తున్న సిడిపిఒపై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన జీవో నంబర్ 1ను ఉపసంహరించుకోవాలన్నారు.

కెవిబిపురంలో... తహాశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి ఎం.రాజేశ్వరి మాట్లాడుతూ రోడ్లమీద ఆందోళనలు, ర్యాలీలు, ధర్నాలు చేయరాదని రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా నియంతృత్వ ధోరణితో జీవో తీసుకొచ్చిందని విమర్శించారు. డిప్యూటీ తహాశీల్దార్ మునిరత్నంకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజేశ్వరి, పూర్ణమ్మ, శివశంకరి, మునీశ్వరి దేవి, యశోద, సుబ్బమ్మ పాల్గొన్నారు.

వరదయ్యపాలెం... తహాశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. మండల కన్వీనర్ బాష మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీసం 26వేల జీతం ఇవ్వాలని, ఫేస్‌యాప్ రద్దు చేయాలని, పర్యవేక్షణ పేరుతో వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. తహాశీల్దార్ గౌరీశంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చాను, శాంతి, గౌరి పాల్గొన్నారు.

సత్యవేడులో... డివిజన్ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కార్మిక చట్టాలను కుదించడాన్ని నిరసించారు. ఈ కార్యక్రమంలో నిర్మలమ్మ, కాంతమ్మ, ఝాన్సీ, మంజుల, భువన, రుక్మిణి, విజయ, సుధ పాల్గొన్నారు.

భూకబ్జాదారుపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - తిరుచానూరు

తిరుచానూరు పంచాయతీ యోగిమల్లవరం దగ్గర ఎగువ మల్లవరం చెరువును ఆక్రమించుకుని ఇళ్లు నిర్మిస్తున్న భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో తహాశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. సిపిఎం జిల్లా కమిటి సభ్యులు తిరుచానూరు పంచాయతీ కార్యదర్శి కె.సుమన్ మాట్లాడుతూ తిరుచానూరు పంచాయతీలో యోగిమల్లవరం దగ్గర ఉన్న ప్రభుత్వ భూమి, చెరువులు సర్వే నంబర్ 1/1, 1/2లో ఉన్న ప్రభుత్వ చెరువు భూమి 12 ఎకరాల 40 సెంట్లు కబ్జాకు గురై ఉందన్నారు. కోర్టులో కేసు ఉన్నప్పటికీ ఏమాత్రం లెక్కచేయకుండా ఇళ్లు నిర్మించి అమ్మేస్తున్నారన్నారు. సర్వే చేసి కంచె వేయాలని, చెరువు భూమిలో బోర్డులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఆక్రమించుకున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.నరేంద్ర, శేఖర్, శేషాద్రి, మల్లికార్జునరావు, భాస్కర్, సోమశేఖర్ పాల్గొన్నారు.

రాత్రి షెల్టర్ తనిఖీ

తిరుపతి : తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని పట్నూల్ వీధిలో గల రాత్రి బస కేంద్రం (నైట్ షెల్టర్) ను నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కేంద్రంలో కల్పిస్తున్న మౌళిక వసతులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రంలో నాణ్యమైన భోజన వసతి, వైద్య సదుపాయాలు బాగా ఉండేలా చూడాలన్నారు. అలాగే మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మంచాలు, బెడ్లు బాగుండేలా చూడాలన్నారు. ఈ నెల 11 నసోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ న్యూ డిల్లీ నుండి వచ్చి ఈ కేంద్రాన్ని తనిఖీ చేయనున్నారన్నారు. ఈ సందర్భంగా సెంటర్ ను శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ బస్వా గీత, నగరపాలక సంస్థ ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మెప్మా పి.డి. రాధమ్మ, డి.ఈ. గోమతి, సోషల్ వెల్ఫేర్ డి.డి. చెంచయ్య, హెూప్ సంస్థ ప్రతినిధి కవిత, మెప్మా సి ఎం ఎం. రమణ, సోమశేఖర్, శ్రీరాములు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

సమ్మె నోటీసు విరమణ

తిరుపతి బ్యూరో : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండు చేస్తూ ఈ నెల 17 నుండి సమ్మెకు పిలుపునిచ్చిన మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులతో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి ప్రత్యేక సమావేశం నిర్వహించి సమ్మె నోటీసును విరమింప చేసారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి కార్మిక యూనియన్ నాయకులు తులసేంధ్ర, దొరస్వామిలతో జరిపిన చర్చల్లో సానుకూలత చేకూరి జరపబోవు సమ్మెను విరమింపజేశారు. రెండు నెలల జీతాన్ని తక్షణమే విడుదల చేస్తామని, బీమా, పిఎఫ్ లాంటివి పెండింగ్ లేకుండా చూస్తామని, కౌన్సిల్ సమావేశంలో డిమాండ్లపై చర్చిస్తామని తెలిపారు.

ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కొనసాగించాలి : కెవిపిఎస్

తిరుపతి : ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను నవరత్నాలు లాంటి పథకాలకి దారి మళ్లించకుండా ఎస్సీ ఎస్టీలకే ఖర్చు పెట్టాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి దేశాండీ అరుణాచలం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తిరుపతి యశోద నగర్ లోని ఎంబీ భవన్ లో కేవీపీస్ జిల్లా కమిటీ సమావేశం మునిరామయ్య అధ్యక్షతన జరిగింది ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా కేవీపీస్ గౌరవ అధ్యక్షులు అంగేరి పుల్లయ్య హాజరయ్యారు. ఈనెల 23న ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం కొనసాగించాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినతిపత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. నాయకులు మదుసూదన్, శ్రీను, ముత్యాలయ్య, ప్రసాద్, రఘు పాల్గొన్నారు.

నేడు మహిళలకు క్యాన్సర్ ఉచిత పరీక్షలు

యర్రావారిపాళెం : భాకరాపేట బస్టాండ్ ఆవరణలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు క్యాన్సర్ ఉచిత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ శశికళ తెలిపారు. చంద్రగిరి ఎంఎల్ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అభ్యర్థన మేరకు టాటా ట్రస్టు, స్వీకార్ సంస్థ సర్వైకల్ క్యాన్సర్ ప్రీ స్క్రీనింగ్ టెస్టు, బీపీ, సుగర్, లివర్ టెస్టులు, అవగాహన క్యాంపును పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కుంచ ప్రబావతమ్మ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఇండియన్ హ్యూమన్ రైట్ స్టేట్ వైస్ చైర్మన్‌గా ఉషారాణి

ప్రజాశక్తి- యర్రావారిపాళెం

భాకరాపేటకు చెందిన రచయిత్రి, ఉపాధ్యాయురాలు ధనాశి ఉషారాణిని ఇండియన్ హ్యూమన్ రైట్ కౌన్సిల్‌లో స్టేట్ వైస్ చైర్మన్‌గా నియమించారు. సాహిత్యంలో సమాజ సేవలో వివిధ కార్యక్రమాల్లో చేస్తున్న కషికి గాను ఈ గౌరవం దక్కిందన్నారు. గత సంవత్సరంలో చిత్తూరు జిల్లా ప్రెసిడెంట్‌గా హ్యూమన్ రైట్ కౌన్సిలో సేవలు అందించానన్నారు. ఇండియన్ హ్యూమన్ రైట్ కౌన్సిలో ఆంధ్రప్రదేశ్ వారు స్టేట్ వైస్ చైర్మన్‌గా నియమిస్తున్నట్టు నేషనల్ లీగల్ అడ్వైసర్ అనిల్ కుమార్ యాదవ్, షాహ్ గయసుల్ హసన్ లీగల్ అడ్వైసర్ తెలియజేసారని పేర్కొన్నారు. ఇప్పటికే ఆమెను పలు సంస్థలు ఆమె సేవలను గుర్తించి పలు అవార్డులు రివార్డులిచ్చి సత్కరించాయి. స్థానిక సర్పంచ్ భూపాల్ ,తోటి ఉపాద్యాయులు, స్థానికులు ఆమెను అభినందించారు.

నిందితున్ని ఫోక్సో చట్టం కింద శిక్షించాలి : ఐద్వా

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

వెంకటగిరి నియోజకవర్గం ఓజిలి మండలంలో అభం శుభం తెలియని 15 సంవత్సరాల గిరిజన బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుని ఫోక్సో చట్టం కింద కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎం.జయంతి డిమాండ్ చేశారు. వజ్జవారిపాళెంకు చెందిన నిందితుడు జి.సునీల్‌కుమార్‌ను అరెస్టు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిశా, ఫోక్సో చట్టాలు తెచ్చినా నిందితులకు కఠిన శిక్షలు అమలు చేయకపోవడం వల్ల దుర్మార్గపు చర్యలకు పాల్పడుతూనే ఉన్నారన్నారు. గిరిజన బాధితురాలికి రక్షణ కల్పించాలని, తక్షణమే వారిని ఆదుకోవాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు 50 లక్షలు ఆర్థిక సాయం అందించాలని కోరారు.

ఫోక్సో కేసులో నిందితుడు బాలకష్ణ అరెస్టు

సత్యవేడు : తిరుపతి జిల్లా సత్యవేడు పోలీస్ స్టేషన్లో నమోదైన ఫోక్సో కేసులో నిందితుడు బాలకష్ణను(50) స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఫోక్సో కేసులో అదుపులోకి తీసుకున్న నిందితుడు బాలకష్ణను పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ రెడ్డి, ఎస్సై పురుషోత్తమ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఐ శివ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సత్యవేడు మండలం వెంకట రాజుల కండ్రిగ అరుంధతి వాడ కాలనీకి చెందిన ఓ మైనర్ బాలికను గత కొద్ది రోజులుగా అదే కాలనీకి చెందిన బాలకష్ణ లైంగిక వేధింపులకు గురి చేసాడన్నారు. జనవరి 8వ తేదీన ఇంట్లో తల్లిదండ్రులు లేని సమయంలో బాలకష్ణ బాలిక ఇంటికెళ్లి పట్టుకున్నాడు. భయభ్రాంతులకు గురైన బాలిక గట్టిగా కేకలు వేయడంతో సమీపంలో ఉన్న తల్లి వెంటనే ఇంటికి చేరుకోవడంతో బాలకష్ణ అక్కడినుంచి వెళ్లిపోయినట్టు చెప్పారు. ఈ క్రమంలో దీనిపై బాధితులు ఫిర్యాదు ఇవ్వడంతో ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామన్నారు. ఈ నేపథ్యంలో ఎస్సై పురుషోత్తమ రెడ్డి దీనిపై విచారణ జరపడంతో బాలికను లైంగిక వేధింపులకు గురి చేసినట్టు ప్రాథమిక ఆధారాలతో తేలిందన్నారు. ఇందులో భాగంగానే మంగళవారం ఉదయం నిందితుడు బాలకష్ణను అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరు పరిచినట్టు ఆయన స్పష్టం చేశారు.ఇదే తరహాలో మండలంలో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, లైంగిక వేధింపులకు పాల్పడటం వంటివి జరిగితే చట్టపర చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎంతటి వారైనా ఇటువంటి విషయాల్లో ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. ఈ సమావేశంలో ఎస్సై పురుషోత్తం రెడ్డి ఉన్నారు.

కలెక్టరేట్ భవనం బ్లాక్‌లు పరిశీలన

తిరుపతి : కలెక్టరేట్‌లోని గ్రౌండ్‌ఫ్లోర్, పార్కింగ్ ప్రాంతాలను కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి అధికారి సుధాకర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఆడిటోరియం ఏర్పాటు, స్పందన హాలు తదితర సదుపాయాల ఏర్పాటుకు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

చక్కెర, కందిపప్పు ఇవ్వాలి : సిపిఎం

తిరుపతి : సంక్రాంతి పండుగ సందర్భంగా రేషన్‌కార్డుదారులకు బియ్యంతో పాటు కందిపప్పు, చక్కెర ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అయితే కొన్ని రేషన్ షాపుల్లో మాత్రం ఇవ్వడం లేదని సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం పేర్కొన్నారు. నగరంలోని 102 రేషన్‌షాపుల ద్వారా కార్డుదారులందరికీ ఇవ్వాలని సివిల్ సప్లై అధికారి ఝాన్సీకి వినతిపత్రం ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నరేంద్ర, ఎండి శ్రీను, ఆర్.మల్లికార్జునరావు, ఎం.జయంతి, కె.సుమన్, భాస్కర్, సోము పాల్గొన్నారు.

ఉగాది నాటికి గృహప్రవేశాలు చేయాలి

తిరుపతి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక కార్యక్రమం నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లలో భాగంగా ఉగాది నాటికి రాష్ట్రంలో ఐదు లక్షల గృహాలు గృహప్రవేశాలు చేపడుతున్న నేపథ్యంలో తిరుపతి జిల్లాలో లక్ష్యాల మేరకు సిద్ధం చేయాలని గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్ ఆదేశించారు. తిరుపతి జిల్లాకు సంబంధించి ఉగాది నాటికి దాదాపు 24వేల సామూహిక గృహప్రవేశాలు జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి : యుటిఎఫ్

తిరుపతి : రూరల్‌లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఎంఇఒ సి. విజయకు యుటిఎఫ్ నేతలు అవనిగడ్డ పద్మజ, డి. నిర్మల, కే మోహన్ రెడ్డి, బీవీ రమణలు విజ్ఞప్తి చేశారు. మెడికల్ లీవ్ అరియర్స్ బిల్లులు, ఉపాధ్యాయుల సర్వీస్ రిజిస్టర్ ను అప్డేట్ చేయాలని, సింగిల్ టీచర్స్ సెలవుల సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

12న ' నేచర్ ' చిత్రం ట్రైలర్ విడుదల

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

శ్రీ సప్తం క్రియేటివ్ ప్రొడక్షన్ బ్యానర్ పై అత్యంత ప్రతిష్టాత్మంగా నిర్మిస్తున్న 'నేచర్' చిత్రం ట్రైలర్ రిలీజ్ కార్యక్రమాన్ని 12న సాయంత్రం తిరుపతిలోని ఇందిరామైదానంలో నిర్వహిస్తున్నట్లు ఆ చిత్ర దర్శకుడు టి.సుధాకర్ తెలిపారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక సందేశం, కమర్షియల్ విలువలను కలిగి భావితరాలకు చక్కటి మార్గనిర్దేశకం చేసే విధంగా చిత్రాన్ని తెరకెక్కించామన్నారు. ఈ చిత్రంలో హీరోగా బి.కష్ణ, హీరోయిన్లుగా ముస్కాబిన్స్క, కరిష్మారాయ్ నటించారన్నారు. తిరుపతిలో నిర్వహించే తమ నేచర్ చిత్రం ట్రైలర్ రిలీజ్ కార్యక్రమానికి ప్రజలందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో చిత్రం యూనిట్ ప్రతినిధులు టి.రవి, రాజేష్, భాస్కర్ పాల్గొన్నారు.

కాల్‌గేట్-పామోలివ్ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం

తిరుపతి సిటీ :

నోటి ఆరోగ్య సమస్యల పరిష్కారంలో దశాబ్దాల గా కషి చేస్తున్న కాల్‌గేట్-పామోలివ్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వం తో ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర ప్రభుత్వం సహకారం తో డాక్టర్ వైఎస్ఆర్ చిరునవ్వు ప్రాజెక్ట్ పేరు తో నోటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను రాష్ట్రం లో ప్రారంభించేందుకు చేతులు కలిపింది. జిల్లాలోని ఒక పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, కాల్‌గేట్-పామోలివ్ సంస్థ ప్రభా నరసింహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య లక్ష్యాలు సాధించడానికి ఆరోగ్య సంరక్షణకు కషి చేస్తోందన్నారు. నోటి ఆరోగ్య సంరక్షణ పై అవగాహన కు,ఆరోగ్య సమస్యల నివారణకు కాల్‌గేట్ ఇండియా భాగస్వామ్యం తో పాఠశాల పిల్లలకు నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. డాక్టర్ సతీశ్ రెడ్డి, పూనమ్ శర్మ పాల్గొన్నారు.

టాటా మోటార్స్ ఈవి డెలివరీ ప్రారంభం

తిరుపతి సిటీ : దేశంలో అతి పెద్ద వాణిజ్య సంస్థ టాటా మోటార్స్ ఈవీ డెలివరీ ప్రారంభించిందని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరీష్ వాఘ్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ భారతీయ రహదారులపై ఏస్ ఈవీలను ప్రవేశపెట్టడం అనేది సరుకు రవాణా దిశగా ఒక పెద్ద ముందడుగు అన్నారు. తమ కస్టమర్లు తమపై ఉంచిన విశ్వాసానికి, అందిస్తున్న మద్దతుకు ధన్యవాదాలు తెలిపారు.

సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - యంత్రాంగం

సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని మంగళవారం ఉదయం తుడా, హాకర్స్, పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి కే వేణుగోపాల్ పతాకావిష్కరణలు చేసారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఈనెల 18నుండి 22 వరకూ బెంగుళూరు లో సీఐటీయూ అఖిలభారత మహాసభలు జరుగుతున్నాయని, వాటిని జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన చీకటి జిఓ నెంబర్ 1నీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులను ఫ్లయ్యింగ్ స్క్వాడ్ పేరుతో అవమానించడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర అధ్యక్షులు పి.మునిరాజా, నగర ఆఫీస్ బేరర్స్ రఘు, పి బుజ్జి, పి చిన్న, టీ మురళి, ప్రసాద్, శ్రీరాములు, నారాయణస్వామి పాల్గొన్నారు. గూడూరులో సిఐటియు కార్యాలయంలో జెండావందనం చేశారు. సిఐటియు నాయకులు సుంకర అల్లయ్య, మనోహరం పాల్గొన్నారు. పుత్తూరు అంబేద్కర్ సర్కిల్ వద్ద సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.వెంకటేష్ ఆధ్వర్యంలో ఆటోస్టాండ్‌లో జెండా ఎగురవేశారు. నాయకులు యాసిన్‌బాష, పురుషోత్తం, విజయ్, రమేష్, కందస్వామి పాల్గొన్నారు. గూడూరు మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ రాష్ట్ర కమిటి సభ్యులు బి.గోపీనాథ్, సిఐటియు నాయకులు జోగి శివకుమార్, బివి రమణయ్య, డి.కోటేశ్వరరావు, బి.మురళి పాల్గొన్నారు.

ఎస్వీయూను సందర్శించిన ఎంఎస్ఎంఈ డిప్యూటీ డైరెక్టర్

తిరుపతి : న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వి.రామ కష్ణన్ సోమవారం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రూసా బందం ఎంఎస్ఎంఈ హ్యాకథాన్ 2022-23 ద్వారా ఇన్నోవేషన్ ఐడియా, స్టార్ట్-అప్‌లకు సంబంధించి ఇంటరాక్షన్‌ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ కష్ణన్ మాట్లాడుతూ ఎంఎస్ఎంఈతో హోస్ట్ ఇన్‌స్టిట్యూషన్‌గా నమోదు చేయబడిన ఎస్వీయూ ద్వారా 2022-23 మధ్య కాలంలో ఎంఎస్ఎంఈ హ్యాకథాన్‌లో దరఖాస్తు చేసుకున్న స్టార్ట్-అప్‌లు, ఎంఎస్ఎంఈ హ్యాకథాన్ అవకాశాలపై సంభాషించారు. అనంతరం వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె.రాజా రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఓ. మహమ్మద్ హుస్సేన్ డాక్టర్ రామ కష్ణన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ డి డీన్ ఆచార్య ఎస్. విజయ భాస్కరరావు, రూసా సిఐఓ వంశీకష్ణ రాయల, ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెల్ సభ్యులు ఎం. శ్రీనివాసులు రెడ్డి, దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎస్వీయూలో రెక్టార్ పదవిని దళితులకు కేటాయించాలి

తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఇటీవల ఖాళీయైన రెక్టార్ పదవిని దళిత ఆచార్యులకు కేటాయించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఎస్వీయూలో విద్యార్థి సంఘాల నాయకులు, మేధావులు నిర్వహించిన చర్చావేదికలో తీర్మానించారు. దళిత ఆచార్యులకు సముచిత స్థానం కల్పించకపోతే విశ్వవిద్యాలయ పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని, దళిత, యువజన, ప్రజా సంఘాల నేతత్వంలో డప్పు కళాకారుల చేత దండోరా వేయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి. మురళీకష్ణ, రాఘవులు, రామచంద్రయ్య, చిరంజీవి, మాధవ, చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

ఆర్కియాలజీలో రమేష్ బాబుకు డాక్టరేట్

తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఆర్కియాలజీ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి మద్దెల రమేష్ బాబుకు డాక్టరేట్ ను ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి మూడే దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాచ్య పరిశోధన సంస్థలోని సంచాలకులు డాక్టర్ తమటం సురేంద్ర రెడ్డి పర్యవేక్షణలో " ఏ కల్చరల్ హిస్టరీ ఆఫ్ ది కష్ణ డిస్ట్రిక్ట్ (బేస్డ్ ఆన్ ఇన్స్క్రిప్షన్స్) " అనే అంశంపై పరిశోధనా గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించారు.

కంప్యూటర్లు వితరణ

ప్రజాశక్తి-ఓజిలి: మండల తహశీల్దారు కార్యాలయానికి రెండు కంప్యూటర్లు, ఓ ల్యాప్‌టాప్‌లను తహసీల్దార్ లాజరస్‌కు భట్లకనుపురు గ్రామానికి చెందిన గున్నంసేవా ట్రస్ట్ ఛైర్మన్ గున్నంరెడ్డి రాధారెడ్డి, గున్నంరెడ్డి మధుసూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ సీనియర్ నాయకుడు బచ్చల రవీంద్రారెడ్డి మంగళవారం అందించారు. సుమారుగా రూ.2 లక్షలు విలువైన కంప్యూటర్లను వితరణ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఈశ్వర్‌రాజు రామచంద్రరాజు, కొండూరు దామోదర్‌రాజు, ఏఎంసీ డైరెక్టర్ బట్టికాయలు కష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం దళితులపై దాడులు ఆపాలి

ప్రజాశక్తి-గూడూరు రూరల్: ప్రభుత్వం దళితులపై దాడులు చేస్తున్నందుకు నిరసనగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు చలో కావలి కార్యక్రమానికి వెళ్లనీయకుండా దళితులను హౌస్ అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ నాయకులు, కార్యకర్తలతో కలసి మాజీ శాసనసభ్యులు పాశిం సునీల్‌కుమార్ మంగళవారం ఆయన ఇంటివద్ద ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఓట్లతో గద్దెనెక్కి దళితులపై దాడులు చేస్తుందన్నారు. గత సంవత్సరం కరోనా సమయంలో సర్జరీలు చేసే వారికి మాస్కులు ఇవ్వాలన్న పాపానికి డాక్టర్ సుధాకర్‌ను నడిరోడ్డుపై పడేసి పిచ్చివాడు అని ముద్ర వేసి అతని మరణానికి కారణం అయిందన్నారు. పలు సంఘటనల్లో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం పద్ధతి కాదన్నారు. దళితులపై దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని టీడీపీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి వల్లూరు మోహన్, పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఇశ్రాయేల్ కుమార్, పార్లమెంట్ సభ్యులు పిల్లెల శ్రీనివాసులు, పార్లమెంట్ యువత బత్తిన ప్రణీత్ యాదవ్, కళ్యాణ్, శ్రీకాంత్, వెంకట సాయి, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం, నాయకులు ఏసుపాక పెంచలయ్య, పల్లి కోటేశ్వరరావు, రావూరు సురేంద్ర, పర్వతాల నాగేంద్ర, చిట్టేటి శ్రీనివాసులు, కుంచం మల్లికార్జున్, చిల్లకూరు రవి, కుమార్, పెంచలయ్య, శ్రీనివాసులు, బొడ్డు శ్రీనివాసులు, ప్రసాద్, నాయకులు శివప్రసాద్ గౌడ్, సద్దాం, నారాయణ, యువత సందీప్, పురిణి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

సైదాపల్లి పున్నమ్మ అంత్యక్రియల్లో బొల్లినేని

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని చల్లపాలెం పంచాయతీలో నివాసముంటున్న సైదాపల్లి పున్నమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జె.కె స్టీల్స్ అధినేత, రాచగున్నేరి మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథంనాయుడు మంగళవారం పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

జగనన్న కాలనీ పరిశీలన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని ఊరందూరు రెవెన్యూ పరిధిలో అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వం నిర్మిస్తున్న జగనన్న ఇళ్లను మంగళవారం జాయింట్ కలెక్టర్ అజయ్ జైన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీ ఇంటి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే అన్ని సౌకర్యాలతో ఉగాది లోపు ఇళ్లను గృహప్రవేశాలకు సిద్ధంగా ఉండేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల తహసీల్దారు జరీనాబేగం, ఎంపీడీవో ప్రేమ్‌రాజ్ కుమార్, శ్రీకాళహస్తి రూరల్ హౌసింగ్ ఏఈ అలీ, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సక్రమంగా జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి-ఎర్రావారిపాళెం: ఉపాధ్యాయ, ఉద్యోగ కార్మికులకు ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని బీటీఏ రాష్ట్ర సలహాదారు గుండ్లపల్లి ఆంజనేయులు అన్నారు. స్థానిక ఎస్వీఎన్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా బీటీఏ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని రాష్ట్ర గౌరవ సలహాదారు ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ రద్దు పెండింగ్‌లో ఉన్న ఏడు డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, సకాలంలో పెన్షనర్లకు ఒకటో తారీఖున జీతాలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఆదికేశవులు, జిల్లా ట్రెజరర్ కష్ణమూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జయబాల, బాలకష్ణ, ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ అధ్యక్షులు విజయమోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు రాజు, గోపాలయ్య, తిరుపతి జిల్లా ట్రెజరర్ వెంకటయ్య, పాకాల మండలాధ్యక్షులు జ్యోతి ప్రసాద్, చిత్తూరు జిల్లా బీటీఏ ప్రధాన కార్యదర్శి రామమూర్తి, తిరుపతి జిల్లా అధ్యక్షులు విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సిమెంటు రోడ్డుపైనే మురుగునీరు

ప్రజాశక్తి-డక్కిలి: మండలంలోని మాటుమడుగు గ్రామంలో సిమెంట్ రోడ్డుపైప డ్రైనేజీ నీరు ఉప్పొంగి పారుతుండటంతో పాఠశాలలకు వెళ్లే పిల్లల నుంచి పెద్దల వరకు ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు ఆ దారిలో రాకపోకలు సాగిస్తూ ఉంటారు. సచివాలయంలో ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదు. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పల్లెల్లో కోడి పందేలు నిషేధం

ప్రజాశక్తి-గూడూరు రూరల్: సంక్రాంతి పండుగ సందర్భంగా ఎక్కడైనా కోడి పందేలు, ఉత్సవాలు నిర్వహించి అశ్లీల నత్యాలు ఏర్పాటు చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి హెచ్చరించారు. గూడూరు పట్టణంలోని సబ్ డివిజనల్ పోలీసు కార్యాలయంలో డీఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం నేర సమీక్ష నిర్వహించి స్టేషన్ల వారీగా పెండింగ్‌లో ఉన్న కేసులపై సమీక్షించారు. అనంతరం డీఎస్పీ మీడియాతో మాట్లాడుతూ గ్రామాల్లో ఉత్సవాల ఏర్పాటుకు పోలీసుశాఖ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. ఉత్సవాల్లో ఎలాంటి అశ్లీల నత్యాలు ఉండరాదని.. పండుగలకు సొంత గ్రామాలకు వెళ్లేటప్పుడు ఇంట్లో విలువైన బంగారు వస్తువులు ఉంచరాదని కోరారు. సొంత గ్రామాలకు వెళ్లేటప్పుడు పోలీసులకు తెలియజేస్తే వారి ఇంటిపై నిఘా ఉంచుతామని.. కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తూ ఉంటే డయల్ 100 నంబరుకు ఫోన్ చేయాలన్నారు. భోగిమంటలు వేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటిస్తూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని వెల్లడించారు. సమావేశంలో సీఐలు హజరత్‌బాబు, వెంకటేశ్వరరావు, దశరథ రామారావు, హరికష్ణ, డివిజన్‌లోని ఎస్ఐలు పాల్గొన్నారు.

బీఎన్‌కండ్రిగ: సంక్రాంతి సంబరాల్లో కోడిపందేలు, జూదం నిషేధించినట్లు బీఎన్ కండ్రిగ ఎస్సై మంజునాథరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పండుగను మండలంలోని చిన్నారులు, యువత, ప్రజలు సంతోషంగా ప్రశాంత వాతావరణంలో చేసుకోవాలన్నారు. గొడవలు, అల్లర్లు సష్టించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కోడిపందేలు జరిగే ప్రాంతాలను ఎవరైనా తమకు తెలియజేస్తే వారిపేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

శ్రీకాళహస్తి: సంక్రాంతి సంబరాల్లో కోడిపందేలు, జూదం నిషేధించినట్లు తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో కోడిపందేలు, పేకాట మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఎక్కడైనా కోడిపందేలు జరిగితే ఫోన్‌నంబరు 9440900724 కు సమాచారం అందించాలని తెలిపారు.

శ్రీకాళహస్తి కోవాకు అంతర్జాతీయ ఖ్యాతిని తెస్తాం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పాలకోవాకు అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకొస్తామని స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో మంగళవారం ది కాళహస్తి కో ఆపరేటివ్ పాల సొసైటీ పరిధిలోని పాడి రైతులకు ప్రోత్సాహకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుమల, తిరుపతి దేవస్థానంతో పాటు ప్రముఖ దేవస్థానాల్లో శ్రీకాళహస్తి పాలకోవా స్టాల్స్ ను ఏర్పాటు చేసి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొని వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలా వచ్చిన ఆదాయంతో పాడి రైతులకు పాల సొసైటీ తరపున పాడి ఆవులు తీసుకోవడానికి రుణాలు అందజేసే విధంగా కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాడి రైతుల కోసమే అమూల్య కంపెనీతో ఒప్పందం చేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో పాల సొసైటీ ఛైర్మన్ మధుసూదన్ రావు, సభ్యులు హరినాథ్ రెడ్డి, మంగమ్మ, రామయ్య, రామ్మూర్తి, మునికృష్ణారెడ్డి, దామోదర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రమణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

హిందీ మార్గదర్శిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): విశ్వ హిందీ దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా హిందీ ఫోరమ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఉపయోగపడేలా రూపొందించిన హిందీ మార్గదర్శికను తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వి.శేఖర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ జాతీయ భాష హిందీపై విద్యార్థులకు మంచి పట్టును అందించడంలో హిందీ మార్గదర్శిక ఉపయుక్తంగా ఉంటూ ఎక్కువ మార్కులు సాధించి ఓవరాల్ స్కోరింగులో గ్రేడు సాధించడానికి తోడ్పడుతుందన్నారు. హిందీలో చదవడం, రాయడం నేర్పడంలో ఉపాధ్యాయులు వినూత్న విధానాలను అమలు చేసి భాషపై ఆసక్తి కలిగిస్తుందన్నారు. హిందీ ఫోరమ్ ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి షాజహాన్ మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా విషయ నిపుణుల సహకారంతో ఈ మార్గదర్శికను రూపొందించామని, పదో తరగతి పిల్లలు సులభంగా పబ్లిక్ పరీక్షలకు సిద్ధం కావచ్చన్నారు. ఫోరమ్ గౌరవాధ్యక్షులు జయకర్ ఈ వారంలో అన్నీ ఉన్నత పాఠశాలకు పీడీఫ్ రూపంలో అందజేయడం జరుగుతుందన్నారు. ఫోరమ్ అధ్యక్షులు హరిబాబు తిరుపతి జిల్లాలో నూతనంగా ఎంపికైన హిందీ ఉపాధ్యాయులకు డీఈవో సహకారంతో ఒక్కరోజు ఓరియెంటేషన్ ద్వారా పబ్లిక్ పరీక్షల ప్రశ్నపత్రంపై అవగాహన కల్పించనున్నామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు దాము, రమేష్ యాదవ్, మహిళా కార్యదర్శి మల్లీశ్వరి పాల్గొన్నారు.

అధికార ప్రభుత్వం పేదలపై భారం

ప్రజాశక్తి-బాలాయపల్లి: అధికార ప్రభుత్వం పేదలపై పెనుభారం మోపారని ప్రధాన కార్యదర్శి శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని కోటంబేడు గ్రామంలో వెంకటగిరి నియోజకవర్గం ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకష్ణ సూచనలు మేరకు 'ఇదేం ఖర్మ...మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందన్నారు. ఇంటింటికీ వెళ్లి రాష్ట్రంలో పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు, కరెంట్ ఛార్జీలు, బస్ ఛార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు, రైతుల సమస్యలు, వెనుకబడిన అభివద్ధిపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాకి ఓటు వేసి కురుగొండ్ల రామకష్ణ ఎమ్మెల్యేగా, నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మండల టిడిపి పార్టీ మాజీ అధ్యక్షులు రాయి మస్తాన్‌నాయుడు, కొర్రపాటి రామచంద్రనాయుడు, మండల టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి కూను శ్రీహరి, బూతు కన్వీనర్ మద్దూరు కష్ణ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని మంగళవారం ఆ పార్టీ మహిళా విభాగం తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షురాలు చక్రాల ఉషా ఆధ్వర్యంలో అలిపిరి వెంకన్న పాదాల వద్ద పూజలు చేశారు. ఈనెల 27వ తేదీన కుప్పం నుంచి లోకేష్ పాదయాత్ర చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తెలుగు మహిళలు అలిపిరిలోని శ్రీవారి పాదాల చెంత కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని, ఎలాంటి విఘ్నాలు కలగకుండా పాదయాత్ర విజయవంతం కావాలని కోరారు.

అంగన్‌వాడీ భవనానికి భూమి పూజ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మండలంలోని కంచనపల్లి గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రరెడ్డి చేతుల మీదుగా మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంచనపల్లి గ్రామానికి ఎమ్మెల్యే సహకారంతో రూ.13 లక్షల వ్యయంతో నూతన అంగన్‌వాడీ భవనం రావడం సంతోషంగా ఉందన్నారు. తొట్టంబేడు మండలాధ్యక్షులు వాసుదేవనాయుడు మాట్లాడుతూ గ్రామాల అభివద్ధి వైసీపీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మమ్మ, చంద్రయ్యనాయుడు, శ్రీరాములురెడ్డి, కష్ణమూర్తి, గిరి రెడ్డి, అలయ్య, కుమార్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, ధనంజయరెడ్డి, వైస్ సర్పంచ్ గోవిందయ్య, సుబ్బరాయలు, సురేష్ బాబు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనమివ్వాలి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ఆశా కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమార్ పేర్కొన్నారు. ఏఐటీయూసీ అనుబంధ సఘం తిరుపతి జిల్లా ప్రథమ మహాసభ పుత్తూరు పట్టణంలోని అంబేద్కర్ భవనంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుమార్‌రెడ్డి, రాధాకష్ణ మాట్లాడుతూ ఆశా కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 40 వేల మందికి పైగా ఆశా కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని.. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అర్హత ఉన్న ఆశ వర్కర్లను ఏఎన్‌ఎంలుగా గుర్తించాలని, కరోనా కాలంలో ప్రాణాలును ఫణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడారన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. ఏఐటీయూసీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ జిల్లాలో ఆశా కార్మికులు రాజకీయ వేధింపులకు గురవుతున్నారని వాపోయారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు రామచంద్రయ్య, జిల్లా ఆఫీస్ బేరర్స్ సర్దార్ శివ, వైఎస్ మణి, ఏపీ బాల, మోహన్‌రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు మహేష్, గోపి, షణ్ముగం, భాస్కర్, శంకర్, హరిప్రసాద్, ఆశా కార్మికులు చాముండేశ్వరి, ప్రేమ, భాగ్యలక్ష్మి, సుధా, హైమావతి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు నగరి విద్యార్థులు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రాష్ట్రస్థాయి బాలుర బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు నగరి విశిష్ట విద్యాలయ పాఠశాల విద్యార్థులు తేజేష్, భానుప్రకాష్ ఎంపికయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి, జయచంద్రారెడ్డి, పీఈటీ సతీష్, గీత అభినందించారు.

ఆపస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సంఘం ఆపస్ క్యాలెండర్, డైరీలను ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో తిరుమలరాజు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొరస్వామి, గౌరవాధ్యక్షుడు మేకల సుబ్రహ్మణ్యం, ఆపస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శేఖరాచారి, సుబ్రహ్మణ్యం, కౌన్సిలర్ బాలాజీ పాల్గొన్నారు.

రాంగోపాల్ వర్మను బహిష్కరించాలి

తిరుపతి : రాంగోపాల్ వర్మను బహిష్కరించాలని కాపు సంక్షేమ యువసేన రాష్ట్ర అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ డిమాండ్ చేశారు. అనంతవీధి కూడలిలో కాపు సంక్షేమ సేన కార్యాలయంలో సినీ దర్శకులు రాంగోపాల్ వర్మ ట్విట్టర్ వేదికగా జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్‌ను ఉద్దేశించి కాపు కులాన్ని డబ్బుకు అమ్మేశారని అనడం సబబు కాదన్నారు. అతని సినిమాపై నిషేధం విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు రాయల్, విశ్రాంత పోలీసు అధికారి కృష్ణయ్య పాల్గొన్నారు.

యువత పక్షానే తెలుగు యువత

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కొత్త సంవత్సరంలో తేదీ మారినట్టుగానే జాబ్ క్యాలెండర్ ను విడుదల చేస్తామని చెప్పి నిరుద్యోగులతో ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్ ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని, యువత పక్షాన తెలుగు యువత అండగా ఉండి పోరాడుతుందని తెలుగు యువత రాష్ట్ర నాయకులు రవినాయుడు స్పష్టం చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉరితాడు ప్రదర్శిస్తూ యువత పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ని నిర్వహిస్తానని, రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న రెండు లక్షల పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేస్తానని చెప్పి యువతను మోసం చేశారన్నారు. ఎన్నో ఆశలతో ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూస్తున్న యువతను నిలువునా దగా చేశారని, కొంతమంది యువత పెడదారులు పడుతూ జీవితాలను నాశనం చేసుకునే పరిస్థితులను తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పార్లమెంటు అధ్యక్షులు కష్ణ యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు కరణం సందీప్, శ్రీనివాస యాదవ్, శ్రీరామ్, వెంకటేష్ రెడ్డి, వంశీ, సుభాష్, సంతోష్ రాయల్, లోకేష్, రఫీ, శివ, నాగరాజు పాల్గొన్నారు.

రోగులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): టీబీ వ్యాధిగ్రస్తులకు సరైన పౌష్టికాహారం అందిస్తే పూర్తిస్థాయిలో కోలుకోవడానికి వీలవుతుందని మంగళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు స్రవంతి, జయంతి పేర్కొన్నారు. మంగళవారం మంగళం పీహెచ్‌సీ పరిధిలోని మంగళం, రణధీరపురం పంచాయతీలోని 15 మంది టీబీ వ్యాధిగ్రస్థులను మిక్షయమిత్ర ద్వారా దత్తత తీసుకున్నామని, ప్రతినెలా ప్రభుత్వం సరఫరా చేసే మందులతో పాటుగా తాము వారికి పప్పుదినుసులను అందించి వైద్య సేవలను అందిస్తామన్నారు. వైద్య సేవలు అందిస్తున్న టీబీ యూనిట్ విభాగ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఏర్పేడులో మండలం మునగలపాలెం అరుంధతి వాడలో మతిచెందిన పలువురు కుటుంబాలకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. ఆ గ్రామానికి చెందిన నిరుపేదలు ఈశ్వరయ్య, సుబ్బయ్య, గోపి అనారోగ్యంతో మరణించారు. వారి ఆకస్మిక మతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున సాయమందించారు. వారి కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

సాధారణ వార్తలు

గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధురాలి మృతి

ప్రజాశక్తి-సత్యవేడు: రాజగోపాలపురం గ్రామంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని మంగళవారం ఉదయం వద్ధురాలు ఇంద్రానమ్మ(75) వ౦ృతి చె౦ది౦ది. రాజగోపాలపురం గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యంశెట్టి సతీమణి ఇంద్రానమ్మ తెల్లవారుజామున పొలాల వద్దకు వెళ్లింది. నారాయణస్వామి కాలనీ వద్ద రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందారు. ఎస్సై పురుషోత్తంరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చీకటి జీవోను రద్దు చేయాలి

ప్రజాశక్తి-నాయుడుపేట: చీకటి జీవోను రద్దు చేయాలని సీఐటీయూ శివకవి ముకుంద అన్నారు. మంగళశారం నాయుడుపేటలో ఆయన మాట్లాడుతూ ఎప్పుడో బ్రిటిష్ కాలం నాటి చట్టాలను వైసీపీ ప్రభుత్వం అమలు చేయడం రాజ్యాంగానికి తూట్లు పొడవడమే అని దుయ్యబట్టారు. ఇలాంటి చీకటి జీవోలు ప్రతిపక్ష పార్టీలను, కార్మిక సంఘాలను అనగదొక్కడానికే అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చీకటి జీవోలకు స్థానం లేదని ఆయన హెచ్చరించారు . ప్రజా గొంతులను అనగదొక్కి రాజ్యాధికారాన్ని తమ గుప్పిట్లో పెట్టుకోవడానికేనని తెలిపారు. చీకటి జీవోలు రద్దు అయ్యేవరకు పోరాడతామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, మధ్యాహ్న భోజనం జిల్లా కార్యదర్శి కే విజయమ్మ, ఐద్వా నాయకురాలు చంద్ర కళ, ఆటో యూనియన్ నాయకులు జయరామయ్య, భూపయ్య, గోపి, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి అల్లయ్య, డప్పు కళాకారుల సంఘం నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఖర్మను తొలగించుకోవాల్సిందే..!

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ బాగుపడాలంటే వైసీపీ ఖర్మను తొలగించుకోవాల్సిందేనని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుధీర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని 34వ వార్డులో మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బొజ్జల సుధీర్ రెడ్డితో పాటు తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షుడు నరసింహ యాదవ్ హాజరయ్యారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందనీ, అభివద్ధి అటకెక్కిందని ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనీ, వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. దశరథ ఆచారి, రెడ్డివారి గురువారెడ్డి, విజయ్ కుమార్ నాయుడు, కాసరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించారు. కళాశాల ప్రధానాచార్యులు శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో కళాశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. గొబ్బెమ్మలు పెట్టి భోగి మంటలు వెలిగించి అధ్యాపకులు, విద్యార్థులు నృత్యాలు చేశారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కోటేశ్వరయ్య, వీరయ్య, కందేరి శ్రీదేవి, నర్సింహులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాలపై అవగాహన

ప్రజాశక్తి- కార్వేటినగరం: విద్యార్థులు సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలని దిశ డిఎస్పీ ఆర్.రామరాజు తెలిపారు. కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం, యాంటీ ర్యాగింగ్ సెల్ ఆధ్వర్యంలో ర్యాగింగ్ నివారణ, దిశ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఎస్పీ మాట్లాడుతూ ర్యాంగింగ్ పాల్పడితే చట్టపరంగా కఠినమైన చర్యలు ఉంటాయని తెలిపారు. కళాశాలలో స్నేహపూరిత వాతావరణం ఉండాలని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం మహిళా ఎస్ఐ గిరిజా మాట్లాడుతూ దిశ చట్టం మహిళలకు మాత్రమే కాదని, దానిని పురుషులు సైతం వినియోగించవచ్చని గుర్తు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయులు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ర్యాగింగ్‌కు పాల్పడినా, ప్రోత్సహించినా నేరమని, చట్టపరమైన శిక్షలు ఉంటాయన్నారు. ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ధనంజయరెడ్డి విద్యార్థుల చేత ర్యాగింగ్ రహిత కళాశాలగా సహకరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అధ్యాపకులు డాక్టర్ సిఎన్.లత, కార్తీక్, స్వామి శివయ్య, మణిగండన్, నర్మద, జేకేసి మెంటర్ లోకేశ్వర్, జోగి ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.